
## ఉపాధ్యాయులు సిరిసిల్ల పూర్ణయ్య, గుండె పోటు తో మృతి



**జూన్ 15 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండలంలోని చందాయిపేట వాస్తవ్యుడు సిరిసిల్ల పూర్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందాయిపేటలో అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయునిగా సేవలందించి, ఎంతోమంది విద్యార్థులను గొప్ప వ్యక్తులుగా తీర్చి దిద్దడంలో కీలక పాత్ర వహించిన సిరిసిల్ల పూర్ణయ్య ఆదివారం నాడు గుండె పోటు తో స్వర్గస్తులయ్యారు. వారి మృతి పట్ల చందాయిపేట సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయి బాబా, ఉప సర్పంచ్ పబ్బ నగేష్, డి సి సి మెదక్ కార్యదర్శి బుడ్డ భాగ్య రాజ్,మాజీ సర్పంచులు స్వర్ణలత, లావణ్య గౌడ్,ముత్యాలు, మాజీ ఎంపిటిసి పబ్బ శ్రీనివాస్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోజామిల్, ఉపాధ్యాయ సంఘ నాయకులు చల్లా లక్ష్మణ్, వెంకట్రాంరెడ్డి, చల్లా రామకృష్ణ, సిద్ధిరాములు, ఆకుల సుజాత,వెంకట్ రెడ్డి పూర్వ ఉపాధ్యాయులు రమేష్ గౌడ్, రాజేశ్వర్, వీరయ్య, పూర్వ విద్యార్థులు నిరుడి కిష్టయ్య, సుదర్శన్, శోభన్, మచ్చ శ్రీనివాస్, సలీం, సహదేవ్, ఆది సురేందర్, జయ రాములు గౌడ్, శంకర్ గౌడ్, వెంకటేష్, బుడ్డ ప్రదీప్ తదితరులు సిరిసిల్ల పూర్ణయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# చోరీ కేసు మిస్టరీ వీడింది..

బంగారం వెండి రికవరీ.



**గద్వాల (సీ కే న్యూస్) జూన్ 15 :**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని భీంనగర్ కాలనీలో ఇటీవల జరిగిన చోరీ కేసును పట్టణ పోలీసులు నాలుగు రోజుల్లోనే ఛేదించారు.ఈ కేసులో ఇద్దరిని అదుపులోకి తీసుకోగా వారిలో ఒకరు బాలనేరస్థుడిగా గుర్తించారు.ఈ నెల 10వ తేదీన రహ్మత్ పాషా ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో దుండగులు ఇంట్లోకి ప్రవేశించి సుమారు 9 తులాల బంగారం,60 తులాల వెండి ఆభరణాలు,రూ.7 వేల నగదును అపహరించారు.బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలు,నిఘా సమాచారంతో దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించారు.నిందితుల వద్ద నుంచి చోరీకి గురైన బంగారం,వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపర్చగా రిమాండ్‌కు తరలించారు.కేసును త్వరితగతిన ఛేదించిన ఎస్ఐ కళ్యాణ్ కుమార్‌తో పాటు క్రైమ్ టీమ్ సిబ్బంది చందు,కిరణ్,రామకృష్ణ ను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు.

## ప్రైవేట్ పాఠశాల బస్సులపై డీటీఓ ఆకస్మిక తనిఖీలు..

ఒక బస్సు సీజ్.




**గద్వాల టౌన్ (సీ కే న్యూస్) జూన్ 15 :**విద్యార్థువిల భద్రతను దృష్టిలో ఉంచుకుని గద్వాల పట్టణం,మండల పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలల బస్సులను జిల్లా రవాణా అధికారి రాధిక సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా బస్సుల్లో విద్యార్థుల భద్రతకు సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు.అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే ఎమర్జెన్సీ డోర్లు,ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు,అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉన్నాయా భద్రతా నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయా అనే అంశాలను పరిశీలించారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడి బస్సుల్లో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.అదేవిధంగా వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు,అనుమతి పత్రాలు,బీమా తదితర రవాణా సంబంధిత పత్రాలను తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో అవసరమైన పత్రాలు లేని ఒక ప్రైవేట్ పాఠశాల బస్సును సీజ్ చేసినట్లు డీటీఓ రాధిక తెలిపారు.విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని ఆమె హెచ్చరించారు.అన్ని పాఠశాల యాజమాన్యాలు రవాణా శాఖ నిబంధనలను తప్పనిసరిగా పాటించి విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో కానిస్టేబుల్ గోవర్ధన్‌తో పాటు హోంగార్డులు ఋషి,గోవింద్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాధపురం గ్రామంలో ఉపముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకొని జగన్నాధపురం గ్రామ శాఖ నాయకులు మరియు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న భట్టి విక్రమార్క సేవలు రాష్ట్ర ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, రైతుల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో.. సర్పంచ్ తాళ్లూరి స్వప్న, మత్కే పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున.,ఉప సర్పంచ్ అలవాల శ్రీదేవి,వార్డు సభ్యులు గమ్మిడి శ్రీను, తన్నీరు రమాదేవి,కొత్తపెల్లి నరసమ్మ,గ్రామ శాఖ అధ్యక్షుడు అరువురి వెంకటేశ్వర్లు,గ్రామ పెద్దలు. తాళ్లూరి రమేష్, మండేపూడి కిషన్ రావు,సింగ్ కిషోర్, కాశీమాల లక్ష్మణ్,గుడిపూడి నరసింహారావు, వజ్రాల వెంకటేశ్వర్లు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెట్టెల కృష్ణ, గమ్మిడి ప్రసాద్,ఎస్కే సైదా,అలవాల వెంకటేశ్వర్లు, ఎర్రమల రామనాథం, రాము. తదితరులు పాల్గొన్నారు.



# ఈనాటి ఆత్మీయ సమ్మేళన




**పోలీస్ కానిస్టేబుల్ బాబా నాయక్**

**సూర్యాపేట జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్** గుగులోతు ఈనాటి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికిహిందీ పండిట్ ట్రైనింగ్ బ్యాచ్ మిత్రులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు 16 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత 2008-09 ఉపాధ్యాయ శిక్షణ సహాధ్యాయులు 16 మంది జెనంపల్లి అమృత వనం రిసార్ట్ ఒక్కచోట చేరి తమ అనుభూతులు అనుభవాలు,

కష్ట- సుఖాలు ఎదుర్కొన్న సవాళ్ళు సాధించిన విజయాలు అన్నీ పంచుకుని ఒకరికొకరు గత గాయాలకు ఓదార్పునిస్తూ భవిష్యత్ కు స్ఫూర్తిని కలిగిస్తూ కొనసాగిన ఈనాటి మన ఆత్మీయ సమ్మేళనం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తూ మరొక్క సారి అందరికీ హృదయపూర్వక అభినందనలు......

ఈ సందర్భంగా కార్యక్రమం ముందుకు సాగడానికి అందరిని ఒకేతాటి కి తీసుకొని వచ్చిన బాబానాయక్,శ్రీను ,కరీం భాయ్ పెద్దలు సైదులు రెడ్డి సహకరించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ మిత్రులు సోదరీ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు

## వైద్య రత్న, డాక్టర్ ఎం.వి. కోటిరెడ్డికి ఘన పదవీ విరమణ సన్మానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూన్ 15,**భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో సుదీర్ఘకాలం పాటు విశేష వైద్య సేవలను అందించి, ప్రజల గుండెల్లో అపారమైన అభిమానాన్ని సంపాదించుకున్న డాక్టర్ ఎం.వి. కోటిరెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం రాఘవ నిలయం భద్రాచలంలో అత్యంత ఘనంగా జరిగింది.

భద్రాచలం రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సన్మాన మహోత్సవంలో పలువురు వైద్యులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మిత్రులు మరియు ఆయన కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ కోటిరెడ్డి సేవలను కొనియాడారు. వైద్య రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలు, ఆయనకున్న నిరాడంబర వ్యక్తిత్వం మరియు రోగుల పట్ల ఆయన చూపిన అంకితభావాన్ని వక్తలు ప్రత్యేకంగా ప్రశంసించారు.

ఈ సందర్భంగా పలువురు రెడ్డి సోదరులు మాట్లాడుతూ... "ఏజెన్సీ ప్రాంతమైన, గిరిజనులు, పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించే ఈ భద్రాచలంలో, నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత ప్రజలకు డాక్టర్ కోటిరెడ్డి గత 12 సంవత్సరాలుగా వేలాది మంది రోగులకు నాణ్యమైన వైద్యం అందించి ప్రజల గుండెల్లో నిలిచారు. ఈ ఘనత ఒక్క డాక్టర్ కోటిరెడ్డికే దక్కుతుంది" అని కొనియాడారు. ఇంతటి మంచి పేరు తెచ్చిన కోటిరెడ్డి తల్లిదండ్రులకు వక్తలు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు.

అనంతరం డాక్టర్ కోటిరెడ్డి దంపతులను గజమాలతో, శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులందరూ ఆయన పదవీ విరమణ జీవితం సుఖసంతోషాలతో, ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని ఆ రామచంద్ర మహాప్రభువును ఆకాంక్షిస్తూ ప్రార్థించారు.

ఈ కార్యక్రమం భద్రాచలం రెడ్డి భవన్ కన్వీనర్ మందపాటి సుధాకర్ రెడ్డి, ఈసీ మెంబర్ బోగాల శ్రీనివాస్ రెడ్డి, ఆడిట్ మెంబర్ జి.వి. రమణా రెడ్డి, సభ్యులు క్వెస్ట్ రాజా రెడ్డి మరియు మారం వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డి ప్రముఖులు బూసిరెడ్డి శంకర్ రెడ్డి, గాదె మాధవ రెడ్డి, బిలిపెల్లి రంగారెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి.వి. రమణా రెడ్డి, మోర్తాల సిద్ధారెడ్డి, రామకృష్ణ రెడ్డి, సిపిఎం పార్టీ బాల నర్సారెడ్డి, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ రామిరెడ్డి, అన్నెం కోటి రెడ్డి, సూర్య హాస్పటల్ జయచంద్రా రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చైతన్య రెడ్డి,బి.ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్ రెడ్డి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏరియా హాస్పిటల్ సుపెరిడెంట్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ నరసింహ రెడ్డి, డాక్టర్ శేషారెడ్డి, డాక్టర్ యుగంధర్ రెడ్డి, డాక్టర్ సుకృత, డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ పవన్ రెడ్డి, గీతా పావని, , డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ సాయి తేజ్ రెడ్డి దంపతులు మరియు రెడ్డి నియోజకవర్గ సోదర సోదరీమణులు దంపతులతో సహా పాల్గొని కోటిరెడ్డి కి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## టెట్ పరీక్షలకు సర్వం సిద్ధం - జిల్లా కలెక్టర్ అంకిత్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 15,** జిల్లాలో నిర్వహించనున్న టీజీ టెట్ జూన్--2026 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 16 నుండి జూన్ 22 వరకు మొత్తం ఐదు రోజుల పాటు పది సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు .

జిల్లాలో మొత్తం 1,217 మంది అభ్యర్థులు టెట్ పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం పాల్వంచలోని అనుబోస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీను పరీక్షా కేంద్రంగా ఎంపిక చేసి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు.

పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్, ఇంటర్నెట్, తాగునీరు, భద్రతా ఏర్పాట్లు, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి ముందుగానే కేంద్రానికి చేరుకుని హాల్ టికెట్‌తో పాటు సంబంధిత గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా నిబంధనలను తప్పనిసరిగా పాటించి విజయవంతంగా పరీక్ష రాయాలని ఆకాంక్షించారు.

## బర్త్‌డే వేడుకల్లో గిరిజన నాయకులు

| గిరిజన నాయకులు నీలాహేమ్లా నాయక్




**గరేడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామానికి చెందిన విద్యుత్ శాఖ ఎంప్లాయ్ గుగులోతు బిక్షం నాయక్ నాగమణి దంపతుల ఏకైక కుమారుడు హర్షవర్ధన్ జన్మదిన వేడుకల్లో గిరిజన నాయకులు పాల్గొని చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేకంగా ఆశీర్వదించారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులు తో విందు కార్యక్రమంలో పాల్గొని ఆనందింప చేశారు ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు గుగులోతు సందీప్ నాయక్ బానోతు రామకృష్ణ రవి నాయక్ కొట్టులకుపతి నాయక్ సామాజిక సేవాకర్త నరేందర్ నాయక్ బచ్చలకూరి కోటయ్య జలంధర్ నాయక్ రామన్ నాయక్ సింగర్ నరసింహ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బాపూజీ నగర్ లో సెల్ టవర్ అనుమతులు రద్దు చేయాలి.

కలెక్టర్ అంకిత్ కి వినతి పత్రం అందజేసిన నివాసులు.







**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/పాల్వంచ ప్రతినిధి,**

**జూన్ 15,**బాపూజీ నగర్ నివాస సముదాయల మధ్య నిర్మించ తలపెట్టిన సెల్ టవర్ అనుమతులను రద్దు చేయలని నిర్మాణం నిలుపుదలచేయాలని కోరుతూ బాపూజీ నగర్ పాల్వంచ నివాసులు జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ లో కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. బాపూజి నగర్ 2 వ లైన్ లో ఇంటి నెంబర్ 20/6/92 ఇంటి ఓనర్ రాంబాబు హాస్టల్ వార్డెన్ ఇంటి పై జి ప్లస్ టు లో ఎయిర్టెల్ టవర్ నిర్మించాలని నిర్మాణం చేపట్టినారు .చుట్టు పక్కల వాళ్లు వెళ్ళి అడిగినప్పుడు హౌస్ ఓనర్ నేను సెల్ టవర్ నిర్మించటం లేదు. సోలార్ పెట్టుకుంటున్నాను అని చెప్పుకుంటు జిం2 పైన నిర్మాణం పూర్తి చేసినాడు అతని ఇంటి పొడవు 68" ఇంటి వెడల్పు 22" రోడ్డు ప్రక్కన నివాస సముదాయల మధ్య టవర్ నిర్మించటం వలన రేడియేషన్ విడుదలై, వివిద వ్యాధులు కాన్సర్ వచ్చే ప్రమాదం ఉండటం వలన నిర్మాణ అనుమతులు రద్దు చేయాలని నిర్మాణాన్ని ఆపాలని బాపూజీ నగర్ వాసులు విన్నవించు కుంటు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపూజీ నగర్ ప్రజలు పాల్గొన్నారు

# ప్రజలకు సత్వర సేవలందించడమే లక్ష్యం.



జిల్లా కలెక్టర్ అంకిత్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 15,** ఐ డి ఓ సి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్ఓ పద్మావతితో కలిసి ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, మౌలిక సదుపాయాలు, రెవెన్యూ మరియు ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజలకు సత్వర, పారదర్శక సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల సమస్యలను కేవలం నమోదు చేయడం కాకుండా, వాటి పరిష్కారానికి నిర్దిష్ట కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు.

శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే సమస్యల పరిష్కారం వేగవంతమవుతుందని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేదా నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. వెంటనే పరిష్కరించగల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పించడం ద్వారా సమస్యల పరిష్కార ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని అన్నారు .

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు వారి సమస్యలకు సత్వర పరిష్కారం అందించడం లక్ష్యమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.

ప్రజావాణిలో అందిన కొన్ని వినతులు:

టేకులపల్లి మండలం మొక్కంపాడు తండాకు చెందిన భూక్య సుమన్ తాను జన్మతః దివ్యాంగుడినని, అద్దె ఇంటిలో నివసిస్తూ జీవనం సాగించడం కష్టతరంగా మారిందని, ఇందిరమ్మ గృహం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ తదుపరి చర్యల కోసం గృహ నిర్మాణ శాఖ పీడీకి ఎండార్స్ చేశారు.

మణుగూరు మండలం కొండాయిగూడెం గ్రామానికి చెందిన బట్ట కృష్ణవేణి తన కుమార్తె దివ్యశ్రీ ఆరో తరగతి ప్రవేశం కోసం గురుకుల ప్రవేశ పరీక్ష రాసినప్పటికీ సీటు రాలేదని, తమ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, ప్రైవేట్ పాఠశాలలో చదివించే స్థోమత లేదని పేర్కొంటూ గురుకుల పాఠశాలలో సీటు మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. దీనిపై తగు చర్యల కోసం ఆర్‌సీఓ, సోషల్ వెల్ఫేర్‌కు ఎండార్స్ చేశారు.

సుజాతనగర్ మండలం చిమ్న తండా గ్రామానికి చెందిన భూక్య సేవ తన తండ్రి 2010లో మరణించారని, మరణ ధ్రువీకరణ పత్రం కోసం పలుమార్లు మీ సేవలో దరఖాస్తు చేసినప్పటికీ తిరస్కరణకు గురవుతోందని తెలిపారు. ఈ కారణంగా తన తండ్రి పేరిట ఉన్న భూమిని తన పేరుపై మార్చుకోలేకపోతున్నానని, సమస్య పరిష్కరించి మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం సుజాతనగర్ తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు.

ములకలపల్లి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన స్వప్న తనకు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, పూర్తిగా వర్షాధార సాగుపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నానని, బోరు మరియు విద్యుత్ సదుపాయం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ తదుపరి చర్యల కోసం ఐటీడీఏ పీవోకు ఎండార్స్ చేశారు.

ఇల్లందు మండలం ధనియాలపాడు గ్రామ పరిధిలోని బాలాజీ తండాకు చెందిన భానోత్ అనూష తనకు సంబంధించిన రెండు వేర్వేరు భూముల భూభారతి రిజిస్ట్రేషన్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చర్యల కోసం సంబంధిత ధరణి అధికారులకు ఎండార్స్ చేశారు.

ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలను పరిశీలిస్తున్న హౌసింగ్ చీఫ్ ఇంజనీర్

చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్



**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల కేంద్రంలో లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇందిరమ్మ గృహాలను పరిశీలించిన హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపుర అంజన్ రెడ్డితో కలిసి పరిశీలించారు లబ్ధిదారులు త్వరగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని వారు అన్నారుమరియు ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ సిద్ధార్థ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హౌసింగ్ జంగయ్య హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ యోగి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురశీ అంజన్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్య నాయకులు సర్పంచ్ సలహాదారులు మేకపోతుల అఖిల్ గౌడ్ , పంచాయతీ కార్యదర్శి గుగులోతు నాగేశ్వరావు పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు

## మండల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో “శ్రీ మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల కేంద్రంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టిక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది, చిన్నమండవ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో శామాకూరి ఉమా మహేశ్వరావు రక్తదానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కన్నీబోయిన గోపి యాదవ్, ూవీజ చైర్మన్ అంబటి , మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్, కిలారి మనోహర్ , ఎ ఖాసీం, వంగూరి రమేష్, నిమ్మతోట ముత్తయ్య, కాశీమాల కిరణ్ కుమార్, మోచర్ల చంద్రశేఖర్, కొండమీది నాగరాజు ఈ కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు

## మాల ఉపకులాలాలకు భవిష్యత్తు మాయజలం,



మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మల్లేశం

**జూన్ 15 (సీ కే న్యూస్) చేగుంట :**తెలంగాణలో 2025 ఏప్రిల్ 14 నుంచి అమలులోకి వచ్చిన ఎస్సి సబ్-క్లాసిఫికేషన్ రోస్టర్ విధానం మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తోందని సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో మాల , మాల ఉప కులాలు కలిసి అదనపు కలెక్టర్ నగేష్ కు వినతి పత్రం సమర్పించారు. మాల మహానాడు అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం మాట్లాడుతూ... రోస్టర్ పాయింట్ మాయ జాలం వల్ల మాల మాల ఉపకులాలకు భవిష్యత్తు మాయం కాబోతోంది అని అన్నారు. 100 పాయింట్ల రోస్టర్‌లో ఎస్సి గ్రూప్-××× (మాల)కు మొదటి అవకాశం 22వ పాయింట్ వద్ద మాత్రమే ఉండటంతో, 22 పోస్టుల కంటే తక్కువ ఉన్న నియామకాలలో మాల అభ్యర్థులకు ఒక్క పోస్టు కూడా దక్కే పరిస్థితి లేదన్నారు. చిన్న శాఖలు, చిన్న నోటిఫికేషన్లలో మాలలకు అవకాశాలు పూర్తిగా కోల్పోతున్నాయని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో ప్రతి నియామకంలో సైక్లిక్ రోస్టర్ అమలు చేయాలని, అన్ని శాఖల్లో 100 పాయింట్ల రోస్టర్‌ను తప్పనిసరి చేయాలని, జిల్లా వారీ కాకుండా రాష్ట్ర స్థాయి సింగిల్ రోస్టర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 22వ పాయింట్ సమస్యను పరిష్కరించి, కోల్పోయిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం. మాల మాల ఉపకులాల జనాభా లెక్కలు తప్పుగా జరిగింది అని అన్నారు. ఈ రోస్టర్ విధానం ఇలాగే కొనసాగితే మాలల భవిష్యత్తు ప్రమాదంలో పడనుంది అని అన్నారు. మాలలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి అత్యవసర క్యాబినెట్ ఏర్పాటు చేసి రోస్టర్ విధానాన్ని పునర్ సమీక్షించాలని డిమాండ్ చేశారు. మాల , మాల ఉప ఉద్యోగులు విద్యార్థులు , సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్లా సుధాకర్ , సూపర్డెంట్ యాదయ్య , సూపర్డెంట్ సత్యం , జిల్లా అధ్యక్షులు మాల మహానాడు మాసాయిపేట్ మల్లేశం, ఎల్లం సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 15,**భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, రత్నం రమాకాంత్,నర్రా రాము అరికెల్ల తిరుపతి రావు, భీమవరపు వెంకటరెడ్డి, తాళ్ళపల్లి రమేష్ గౌడ్, బండారు నాగేశ్వరరావు, మామిడి పుల్లారావు, రసమళ్ళ రాము యూత్ నాయకులు గాడి విజయ్,జమిర్ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## చదువుల తల్లికి అండగా చిరాగ్ ఫౌండేషన్..



**సి కె న్యూస్ :**అక్షరాల వెలుగులు పంచుకోవాల్సిన బడి గది.. ఉన్నది ఒకటే కావడంతో విద్యార్థులు పడ్డ అవస్థలు అన్నీ ఇన్నీ కావు. కానీ, ఒకప్పటి ఆ బడి కష్టాలు ఇప్పుడు ఆ విద్యార్థులకు ఉండకూడదని ఒక మంచి మనసు ముందుకు వచ్చింది. అదే ‘చిరాగ్ ఫౌండేషన్ ఖూూ’.

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం తాటి వారి వేంపల్లి పాఠశాలలో . తరగతి గదుల కొరతను గమనించిన చిరాగ్ ఫౌండేషన్, సుమారు రెండు లక్షల రూపాయల వ్యయంతో అదనపు గదిని నిర్మించి, విద్యార్థుల కళ్ళలో ఆనందాన్ని నింపింది.

ఈ స్ఫూర్తికి పునాది వేసింది. ఒక చిన్ననాటి స్నేహం. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆలూరు శృతిక్ రెడ్డి తండ్రి ప్రసాద్ రెడ్డి , తమ చిన్నతనంలో బుధరావుపేటలో బడి లేక పడ్డ ఇబ్బందులను గుర్తు చేసుకున్నారు. ‘నేను పడ్డ కష్టం, ఏ విద్యార్థి పడకూడదు’ అన్న ఆ తండ్రి ఆశయం, తన కొడుకు శృతిక్ రెడ్డి ద్వారా ఈ రూపంలో సాకారమైంది. తన చిన్ననాటి మిత్రుడు కాట్లోజు వెంకట నారాయణ చారి అందించిన సమాచారంతో, ఈ పాఠశాల అభివృద్ధికి వారు తోడయ్యారు.

చదువుకు తోడుగా నిలిచిన ఈ గొప్ప మనసును చూసి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధబోయిన లక్ష్మినర్సు , సర్పంచ్ తాటి వసంత-రమణయ్య గారు శృతిక్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

సహాయం చేయాలనే తపన ఉంటే, ఏ దేశంలో ఉన్నా మన మూలాలను, మన బడిని మర్చిపోకూడదని చిరాగ్ ఫౌండేషన్ మరోసారి నిరూపించింది.

## రేషన్ షాపుల ద్వారా ఉచితంగా 14 రకాల నిత్యవసర సరుకులు అందించాలి........!

- డి సీత లక్ష్మి ఐద్వా పట్టణ కార్యదర్శి......
- ధరల పెరుగుదలపై ఐద్వా ఆధ్వర్యంలో నిరసన.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి,జూన్ 15,** పేదలందరికీ ఉచితంగా 14 రకాల నిత్యవసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందించాలని ఐద్వా భద్రాచలం పట్టణ కార్యదర్శి డిసీతలక్ష్మి డిమాండ్ చేశారు. రోజు రోజుకి పెరిగిపోతున్న నిత్యవసర వస్తువుల ధరలపై భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి మాట్లాడుతూ పచ్చిమాస్యాలో నెలకొన్న విద్య పరిస్థితులను సాకుగా చూపించి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు అమాంతం పెంచేశారని అన్నారు. ఆ ప్రభావంతో అన్ని రకాల నిత్యవసర వస్తువులపై పడి ధరలు ఆకాశానికి అంటుతున్నాయని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రజల ఆదాయం పెరగటం లేదని అన్నారు. వేతనాలు పెరగక నిత్యాసరా వస్తువులు తో సహా కూరగాయల ధరలు సైతం మండిపోవడం తో పేదవాడి పూట గడవటం కష్టంగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పేదలను ఉద్ధరిస్తున్నామని ఊక దంపుడు ఉపన్యాసాలు చెప్పే మోదీ సర్కార్ తన 12 ఏళ్ల పదవీకాలంలో ప్రతి వస్తువుపై 1200 సార్లు ధరలు పెంచారని ఆరోపించారు. రాష్ట్ర పాలకులు సైతం కేంద్ర బాటలను ఉపయోగిస్తూ పేదోల ఆర్థిక పరిస్థితులను గాలికి వదిలేసి సంక్షేమం పేపర్లకే పరిమితం చేస్తున్నారని విమర్శించారు. రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని పేదలకు 12 రకాల నిత్యవసర వస్తువులు ఉచితంగా రేషన్ షాపుల ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వాజ్ సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి జీవనజ్యోతి ఎం సుబ్బలక్ష్మి ఉస్తేల జ్యోతి పూర్ణ సీత తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటి పెండింగ్ బిల్లలను విడుదల చేయాలి....

- ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పూర్తి బిల్లు ఇవ్వాలి ... మేకల లత...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 15,**భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పేరు మీద ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని మహాజన మహిళా సమైక్య ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలు తమ సొంత ఇంటి కలలు నెరవేర్చుకునేందుకు అప్పులు చేసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపడితే ప్రభుత్వం సరైన సమయంలో పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం వల్ల వడ్డీల భారంతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం ఇస్తామన్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ ఖర్చు బిల్లులను పూర్తిగా సకాలంలో అందిస్తే పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పూర్తి బిల్లుని అకాలంలో విడుదల చేసి ఆదుకోవాలని లేనిపక్షంలో మహాజన మహిళా సమైక్య ఎంఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు.

# అవినీతి పాల్పడ్డ జెడ్పీ సీనియర్ అసిస్టెంట్ పే సస్పెన్షన్ వేటు !

| జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్



**సూర్యాపేట జిల్లా సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** పంచాయతీ కార్యదర్శుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడిన జడ్పి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎస్ కె .మెయినోద్దీన్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో గరిడేపల్లి మండలంలో పని చేస్తున్న సమయంలో అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు విచారణలో రుజువు కావడంతో మెయినోద్దీన్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మెయినోద్దీన్ గతంలో గరిడేపల్లి మండలంలో సీనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో ఆయన తన పరిధిలోని పలువురు పంచాయతీ కార్యదర్శుల నుండి వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి.కలెక్టర్ ఆదేశాల మేరకు మెయినోద్దీన్ చేసిన వసూళ్లపై ఎంక్వైరీ చేపట్టగా విచారణలో పంచాయతీ కార్యదర్శుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు ఆధారాలతో సహా నిజాలు నిరూపితమయ్యాయి. విచారణ నివేదిక ఆధారంగా సదరు సీనియర్ అసిస్టెంట్‌పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కఠిన చర్యలు తీసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం, అవినీతిని సహించేది లేదనే హెచ్చరికలతో ఆయనను సస్పెండ్ చేస్తూ సోమవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా అవినీతికి పాల్పడితే ఇలాంటి చర్యలే ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

# రైతులను మోసం చేస్తున్న నకిలీ పత్తి విత్తనాల విక్రేతలపై ఉక్కుపాదం

| రెండు కేసుల్లో ఇద్దరు నిందితుల అరెస్ట్
| 58 నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్లు స్వాధీనం
| ఇచ్చోడ ఎస్ హెచ్ & కె నరేష్ కుమార్




**సికే న్యూస్ ప్రతినిధి** రైతులను మోసం చేస్తూ నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న వారిపై ఇచ్చోడ పోలీసులు, వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖల సంయుక్త టాస్క్‌ఫోర్స్ బృందంతో కలిసి నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, 58 నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఇచ్చోడ ఎస్‌హెచ్‌వో కె. నరేష్ కుమార్ తెలిపారు.

**కేసు - 1**

14.06.2026 న ధాబా(బి) గ్రామానికి చెందిన ఝా1 నర్వాటే ఈశ్వర్ వద్ద తనిఖీలు నిర్వహించగా 34 పింక్ బాండ్ (5+) నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఈ విత్తనాలను ఝా2 పాపిన్‌వార్ సునీల్ కుమార్, ఆదిలాబాద్ వద్ద నుంచి కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు వెల్లడించాడు. అలాగే ఇప్పటికే సుమారు 300 ప్యాకెట్లను ఝా3 విజయ్ కు విక్రయించినట్లు తెలిపాడు.

**కేసు - 2**

15.06.2026 న సాయినగర్, ఇచ్చోడకు చెందిన ఝా1 రాథోడ్ గణేష్ వద్ద తనిఖీలు నిర్వహించగా 24 పింక్ బాండ్ (5+) నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఈ విత్తనాలను ఝా2 పాపిన్‌వార్ సునీల్ కుమార్, ఆదిలాబాద్ వద్ద నుంచి కొనుగోలు చేసి రైతులకు విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. అలాగే ఇప్పటికే సుమారు 100 ప్యాకెట్లను వివిధ వ్యక్తులకు విక్రయించినట్లు వెల్లడించాడు.

**అరెస్ట్ అయిన నిందితులు :**

1 నర్వాటే ఈశ్వర్, ధాబా(బి) గ్రామం, ఇచ్చోడ మండలం.
2 రాథోడ్ గణేష్, సాయినగర్, ఇచ్చోడ.

ప్రధాన సరఫరాదారు : ఝా2 పాపిన్‌వార్ సునీల్ కుమార్, ఆదిలాబాద్. (ప్రస్తుతం మరో కేసులో అరెస్టై రిమాండ్‌లో ఉన్నాడు.)

**పరారీలో ఉన్న నిందితుడు : ఝా3 విజయ్.**

రెండు కేసుల్లో స్వాధీనం చేసుకున్న విత్తనాల ప్యాకెట్లపై తప్పనిసరిగా ఉండాల్సిన టెస్టింగ్ తేదీ, ప్యాకింగ్ తేదీ, లాట్ నంబర్, గడువు తేదీ వంటి వివరాలు లేకపోవడంతో అవి నకిలీ విత్తనాలుగా నిర్ధారించబడ్డాయి.

రెండు కేసుల్లో అరెస్టు చేసిన నిందితులను రిమాండ్‌కు తరలించగా, ప్రధాన సరఫరాదారుగా గుర్తించిన పాపిన్‌వార్ సునీల్ కుమార్ ప్రస్తుతం మరో కేసులో రిమాండ్‌లో ఉన్నాడు. పరారీలో ఉన్న హట్కరే విజయ్ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద విత్తనాల విక్రయాలపై వెంటనే పోలీసులకు లేదా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ఇచ్చోడ ఎస్‌హెచ్‌వో కె. నరేష్ కుమార్ సూచించారు.

# చింతకాని గ్రామం చెన్నకేశవస్వామి దేవాలయంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని గ్రామంలో మన తెలంగాణ డిప్యూటీ సీఎం శ్రీ మల్లు బట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా చింతకాని శ్రీ చెన్నకేశవ స్వామిఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేకును కట్ చేసిన చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు మరియు ధర్మకర్తలు చింతకాని మాజీ సర్పంచ్ బండి సైదేశ్వర రావు సంజీవరెడ్డి చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి మరియు నామవరం మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు మాజీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు మరియు చింతకాని మాజీ సర్పంచ్ మరియు ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్ మజీద్ అలాగే కూరపాటి కిషోర్ ఇంటెల పుల్లయ్య వనం చిన్నప్పమండల నాయకులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని బట్టి విక్రమార్క నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ఇంకా కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఉన్నత పదవులను అనుభవించాలని ఆ చెన్నకేశవ స్వామిని ప్రార్థించడజరిగింది

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలు....



**ముఖ్య అతిథులుగా...సుడా చైర్మన్ పువ్వాళ దుర్గప్రసాద్, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ మరియు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆశ్రయ సేవా సొసైటీ సహకారంతో...

తలసేమియా పిల్లలకు రక్తదాన శిబిరం ఉచిత కంటి పరీక్షలు

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచమర్తి రామకృష్ణ ఆధ్వర్యంలో చింతకాని మండల కేంద్రంలోని సోమవారం ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నాయకులు మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రక్తదానం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి కొత్త జీవితం అందించవచ్చని పేర్కొన్నారు. యువత సేవా భావంతో ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.

అనంతరం. భట్టి విక్రమార్క చేస్తున్న అభివృద్ధి గురించి వారు మాట్లాడుతూ..మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న భట్టి విక్రమార్క నాయకత్వం ఆదర్శప్రాయమని కొనియాడారు.భట్టి విక్రమార్క గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

అనంతరం ఆవుల నాగేశ్వరావు ఆధ్వర్యంలో వెయ్యి మందికి ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో... మండల కాంగ్రెస్ నాయకులు, జోన్ ఇన్చార్జీలు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసిలు సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు గవర్నమెంట్ పుస్తకాలు పంపిణి కార్యక్రమం నిర్వహించిన పాతర్లపాడు సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించి, ప్రభుత్వ పాఠశాలల్లో,రెండు జతల యూనిఫాంలు, స్కూల్ బ్యాగ్, బూట్లు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందిస్తున్నట్లు తెలిపారు.

అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం" ద్వారా పౌష్టికాహారం, వారానికి మూడు గుడ్లు, రాగి జావ,చిక్కీ అందిస్తున్నట్లు చెప్పారు. నాణ్యమైన బోధన అందిస్తున్నారని విద్యార్థులకు తెలియపరిచారు.ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాల గురించి వివరించారు....

ఈ కార్యక్రమం లో లిఉప సర్పంచ్ దారెల్లి సురేష్ వార్డు సభ్యులు, లక్ష్మి మండేపూడి రామారావు పాఠశాల ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు.

**విద్యార్థులు వెనుకబడ్డ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టిసారించాలి.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**



**సి కే న్యూస్ ప్రతినిధి.** ప్రభుత్వ పాఠశాలలలోనే నిష్ణా తులైన ఉపాధ్యాయులు ఉంటా రని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. హాజరు రిజిస్టర్ ను పరిశీలించి ఉపాధ్యాయుల వివరాలు అడిగారు. పాఠశాలలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉండడంతో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన కమిటీని విద్యార్థులతో ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయించాల న్నారు. తరగతి గదులతో పాటు పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు తాగు నీరు, మరుగుదొడ్లు, తదితర సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థు లతో మాట్లాడారు. విద్యార్థులు వెనుకబడ్డ సబ్జెక్టుల్లో ప్రత్యేక దృష్టి సారిస్తే పదవ తరగతిలో మంచి మార్కులు పొందేందుకు అవకాశం ఉందన్నారు. గతేడాది టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకంటే ఈ విద్యా సంవత్సరంలో ప్రస్తుత విద్యార్థులు బాగా చదివి ఇంకా ఎక్కువ మార్కులు సాధించాలని ఆకాం క్షించారు. సెలవులను ఎలా సద్వినియోగం చేసుకున్నారని, సమ్మర్ స్పెషల్ తరగతులకు ఎంతమంది హాజరయ్యారని అడిగారు. విద్యార్థులకు ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఉచితంగా పాఠ్య పుస్తకాలను అందజేయడం జరిగిందని, త్వరలోనే ఏకరూప దుస్తులను కూడా ఇచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# అమావాస్య సందర్భంగా పిల్లిగుండ్ల ముడుపుల ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు:



**సి కే న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని ఏడవ వార్డ్ లో వెలసిన పిల్లిగుండ్ల ముడుపుల ఆంజనేయస్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా సోమవారం విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు నిర్వహించారు.

అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటూ స్వామివారి ఆశీస్సులు పొందారు.

ఈ సందర్భంగా గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ జి. వేణుగోపాల్ ఆలయానికి విచ్చేసి ముడుపుల ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. మధ్యాహ్నం అన్నప్రసాదం నిర్వహించారు.

# సంచార జాతులను ఆదుకోవాలి...



**డాక్టర్. ప్రేమ్ కుమార్...**

**జోగులాంబ గద్వాల జిల్లా సి కే న్యూస్ ప్రతినిధి.** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పిల్లగుంట్ల కాలనీకి చెందిన 'సంచార జాతులను' ఆదుకోవాలి అని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు. సంచార జాతి వాళ్ళకు స్థానిక ధృవ పత్రాలు లేక ఎన్నో ఇబ్బంది లకు గురి అవుతున్నారని. జీవిం చడానికి కనీస సౌకర్యాలు లేకుం డా జీవిస్తున్నారని. సొంత స్థలం, సొంత పొలం, వారికి లేదని అన్నారు.. అంతే కాక రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, స్థానిక ధ్రువపత్రాలు లేవని. వారి పిల్లలు చదువు కి దూరంగా ఉంటు న్నారని..వీరికి స్థానిక ధృవ పత్రాలు, రేషన్ కార్డులు ఆధార్ కార్డులు ఇవ్వాలని సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సంచార జాతులకు ప్రభుత్వం ఇంటి స్థలం, స్థానిక ధృవ పత్రాలు ఇవ్వడం వల్ల వారు స్థిరనివాసం ఏర్పాటు చేసుకొని ఒకే దగ్గర జీవిస్తూ వారి జీవిత ప్రమాణాలను మెరుగు పరుచుకునే అవకాశం ఉంటుందని, అంతే కాక వారి పిల్లలు చదువు కొనసాగించే అవకాశం ఉంటుందని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.

## జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేత...

- జిల్లా దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షులు చంటిబాబు ఆధ్వ ర్యంలో...





**జోగులాంబ గద్వాల జిల్లా జూన్ 15 (సోమవారం)** జోగుళాశీబ గద్వాలజిల్లా దివ్యాశీగుల సేవా సంఘం అధ్యక్షుడు చంటి వారి ఆధ్వ ర్యంలో జిల్లా కలెక్టర్ని కలిసి దివ్యాశీగుల సమస్యలపై వినతి అందజేయడం జరిగింది. అలాగేఈ సందర్భంగా మా డిమాండ్లు నెలవే ర్చాలని పరిష్కారానికి మీవంతు కృషి చేస్తారని ఆశిస్తూ.. మా డిమాండ్లు 1.ప్రతి ఉద్యోగ నియామకాల్లో 4 శాతం రిజర్వేషన్ దివ్యాశీగుల కు కేటాయించేలా చూడాలి. 2) జిల్లాలోని బ్యాక్ లాగ్ పోస్టులు ఎప్పటికీ అప్పుడే నింపాలి, 3) సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయిం పులో దివ్యాశీగులకు 5/. శాతం రిజర్వేషన్ అమలయ్యేలా చూడాలి, 4) దివ్యాశీగుల చట్టం 2016 పటిష్టంగా పూర్తి అమలు చేసే విధంగా చూడాలి, 5) ప్రతి ప్రభుత్వ ఆఫీసులో, పాఠశాల లో, దేవాలయాలలో ర్యాంపులు, వీల్ చైర్ లు అందుబాటులో ఉంచాలి. 6) దివ్యాశీగులను కించపరిచేలా మాట్లాడకుండా, మాట్లాడితే తీసుకునే చర్యల గురించి జిల్లా , మండల, గ్రామ పంచాయితీ స్థాయిలో పోలీస్ డిపార్ట్మెంట్ వారిచే అవగాహన సదస్సులు ఏర్పాటు చెయ్యాలి. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సేవా సంఘం నాయకులు జయంతుడు, వీరయ్య గౌడ్,కొండపల్లి కృష్ణ,సతీష్,రాములు, ఇటిక్యాలవెంకటేష్, లక్ష్మీనారాయణ,వెంకటరమణ,అల్లపాడు రమేష్,ఖలీల్, నవసత్,ఇలియాస్, భారతి, తెలుగు పేట నరసింహులు,ఎండి రఫీ, రంగస్వామి, సాయిబాబా,ఎండి హబీబ్,సవరప్ప, మరియు తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ టీవీ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కల్పించాలి

హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని రౌండ్ టేబుల్ సమావేశంలో పిలుపు



**సి కె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:** కేబుల్ టీవీ రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల్లో ప్రాతినిధ్యం కల్పించాలని పలువురు జర్నలిస్టు నాయకులు డిమాండ్ చేశారు. కేబుల్ టీవీ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, రంగ సమస్యల పరిష్కారంపై సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి.

సమావేశానికి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జేఏసీ ముఖ్య సలహాదారు పాశం యాదగిరి, టీజేఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వరరావు, ఏడబ్ల్యూజేఏ జాతీయ అధ్యక్షుడు కే. కోటేశ్వరరావు, ఎంఎస్‌వో ప్రతినిధి కోలా కిషోర్ గౌడ్ హాజరయ్యారు.

డిజిటల్ మీడియా విస్తరణతో కేబుల్ టీవీ జర్నలిస్టుల పాత్ర మరింత పెరిగిందని, అయితే వారికి తగిన గుర్తింపు, సంక్షేమ పథకాలు, అక్రిడిటేషన్ సౌకర్యాలు అందడం లేదని వక్తలు పేర్కొన్నారు. కేబుల్ టీవీ ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులను కూడా ప్రధాన మీడియా ప్రతినిధులుగా గుర్తించి సమాన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.


కేబుల్ టీవీ రంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అతిథులు హామీ ఇచ్చారు. హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా కేబుల్ టీవీ జర్నలిస్టులు, నిర్వాహకులు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు.

సమావేశంలో జేఏసీ కన్వీనర్లు బి. నరసింహచారి, భరత్‌కుమార్, డా. మహ్మద్ యాసిఫ్ పాషా, పొదిళ్ల వెంకట్, మహేష్‌కుమార్ ఉపాధ్యాయ, రాచర్ల గోపి, డా. బాను ప్రసాద్, పీట్ల ప్రతాప్, జితేందర్, శ్రీనివాస్, వేణుగోపాల్, కలీమ్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. సమావేశం కేబుల్ టీవీ జర్నలిస్టుల హక్కుల సాధనకు బలమైన వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# 18న జర్నలిస్టుల "ఛలో హైదరాబాద్"

- ఉదయం 10 గంటలకు గన్ పార్క్ నుంచి ర్యాలీ ప్రారంభం
- అధిక సంఖ్యలో పాల్గొనాలని జర్నలిస్టులకు మామిడి సోమయ్య పిలుపు

**సి కె న్యూస్ ప్రతినిది హైదరాబాద్ :**జర్నలిస్టుల సమస్య పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 18వ తేదీన జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు రాష్ట్రం నలుమూలల నుంచి హైదరాబాద్ కు తరలివచ్చే జర్నలిస్టులతో అసెంబ్లీ వద్ద గల గన్ పార్క్ నుంచి ప్రదర్శన ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ నిరసన ప్రదర్శనలో జర్నలిస్టులతో పాటు వివిధ పత్రికల నిర్వహకులు, కేబుల్ టీవీ నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ జర్నలిస్టుల పట్ల స్వరాష్ట్రంలోనే పాలకుల వివక్ష కొనసాగుతుందని, ముఖ్యంగా చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, గత ప్రభుత్వంలో మాదిరిగానే వివక్ష కొనసాగుతుందని ధ్వజమెత్తారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు రెండేళ్ళుగా అడ్వర్టైజ్మెంట్ బిల్లులు ఇవ్వలేదని,అడ్వర్టైజ్మెంట్స్ తగ్గించారని అన్నారు. అన్ని మీడియా సంస్థలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్రికలకు ఎంప్యానల్ తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని, చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు, భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు పెంచాలని, ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ టీవి) న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వం ఇంత వరకు సరైన నిర్ణయం తీసుకోకుండా నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నదని, ఈ ధోరణి విడనాడి కొత్త పాలసీతో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదే విధంగా సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై ఈనెల 18న తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో



జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారి జన్మదిన వేడుకలు



**తల్లాడ / జూన్ /15,.... సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మారెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా గొడుగునూరు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అప్పటి తెలంగాణ రాష్ట్ర సాధనలోని తెలంగాణ రాష్ట్ర డిప్యూట స్పీకర్గా భట్టి విక్రమార్క గారు రాష్ట్ర ఏర్పాటులో తనదైన పాత్ర పోషించారు అన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర పునర్ నిర్మాణంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రిగా ఆర్థిక శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా తనదైన శైలిలోని ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం అప్పులు ఊబిలో ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు మరియు క్యాబినెట్ మంత్రుల సహాయంతో తనదైన శైలిలో తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలను పరిగెత్తిస్తున్నారు. బడ్జెట్లో ఖమ్మం జిల్లాకు ఎక్కువ నిధులు కేటాయించి జిల్లాను రాష్ట్రంలోని అగ్రగామి గా ఉండే విధంగా కృషి చేస్తున్నారన్నారు. జిల్లా మంత్రులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి సహాయ సహకారాలతో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి దయానంద్ గారి ఆధ్వర్యంలో సత్తుపల్లి మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అల్లాడ మండల పార్టీ అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో అల్లాడ మండలం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘుపతి రెడ్డి గారు, ఖమ్మం జిల్లా కమిటీ డిసిసి జనరల్ సెక్రెటరీ గోవిందు శ్రీనివాస రావు గారు , జెడ్పిటిసి ముకరా ప్రసాద్ గారు, కంచపోగు వెంకటేశ్వర్లు, వెంకటగిరి సర్పంచ్ దీవెల వెంకటేశ్వరరావు గారు, దిరిశాల నరసింహారావు గారు, మారెళ్ల మల్లికార్జునరావు గారు, తుమ్మలపల్లి రమేష్ గారు,, తాళ్ల జోసెఫ్ గారు,సామినేని రామ అప్పారావు గారు, దుండేటి వీరారెడ్డి గారు , షేక్ ఇమామ్ సాహెబ్ గారు, వెంకట నారాయణ రెడ్డి గారు పొట్టేటి జనార్ధన్ రెడ్డి గారు తాళ్ల వెంకటేశ్వర్లు గారు ఎస్సీ సెల్, వేమిశెట్టి నాగన్న గారు , కోసూరి వెంకటేశ్వర్లు గారు కేవీ,, రావుల గోపి గౌడ్,కటికి కిరణ్ గారు మల్లవరం సర్పంచ్, భూక్యా అంజయ్య గారు ఎస్టీ సెల్ తల్లాడ, నాగేశ్వరరావు గారు , అన్నెం కోటి రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ల నియామకం

ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కాసోజు శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా కరుణాకర్ సుదగాని నియామకం



**సి కె న్యూస్ ప్రతినిది ఖమ్మం:**సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ విస్తరణలో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీకి నూతన బాధ్యులను నియమించారు. సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయం, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగెండ్ల వెంకటేష్ సిఫార్సుల ఆధారంగా ఈ నియామకాలు చేపట్టినట్లు సంస్థ వర్గాలు వెల్లడించాయి.

ఈ మేరకు కాసోజు శ్రీధర్‌ను సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా, నియమించారు. కరుణాకర్ సుదగాని ని జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ, నియామక పత్రాలను జారీ చేశారు. ప్రజల్లో సమాచార హక్కు చట్టంపై మరింత అవగాహన కల్పించడం, ప్రజా సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన మార్గాల్లో పోరాటాలు నిర్వహించడం, సంస్థను గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా, ఈ నియామకాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు సంస్థ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ, ప్రజల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో కృషి చేస్తారని, నాయకత్వం ఆశాభావం వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా సామాన్య ప్రజలకు న్యాయం అందించడంలో కమిటీ కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజలకు అవసరమైన సమాచారం అందేలా చేయడమే సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే సంస్థ బలోపేతం కోసం రాష్ట్రవ్యాప్తంగా కమిటీల పునర్వ్యవస్థీకరణ కొనసాగుతోందని, అన్ని జిల్లాల్లో సమర్థవంతమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పారదర్శక పాలన సాధనకు సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన ఆయుధమని, దాని పరిరక్షణకు కమిటీ నిరంతరం కృషి చేస్తుందని, వెల్లడించారు. ఈ సందర్భంగా జాతీయ వర్కింగ్ అధ్యక్షులు ఎటి ఆంజనేయులు చేతుల మీదుగా కాసోజు శ్రీధర్, కరుణాకర్ సుదగాని లకు నియామక పత్రాలను అందజేశారు.

నూతన బాధ్యులకు సంస్థ నాయకులు, కార్యకర్తలు శు భాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో ఖమ్మం జిల్లాలో సంస్థ కార్యకలాపాలు మరింత విస్తరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.


## సంపాదకీయం

## ముందుంది ముసళ్ల పండుగ!

భారతదేశంలో మే నెలలో చిల్లర ద్రవ్యోల్బణం 3.93 శాతానికి చేరుకుంది. ప్రస్తుత వినియోగదారు ధర సూచిక శ్రేణిలో ఇది గరిష్ఠ స్థాయి; పాత శ్రేణితో పోల్చినా, ఇది సుమారు పదిహేను నెలల ఉచ్ఛస్థాయి. ఆహార ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 4.20 శాతంగా ఉండగా, మేలో అది 4.78 శాతానికి వేగంగా పెరిగింది. రవాణా రంగంలో ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో స్వల్పంగా తగ్గినప్పటికీ, మేలో 1.75 శాతానికి పుంజుకుంది; అందులోని సరుకు రవాణా సేవల విభాగం 7.63 శాతం పెరుగుదలను నమోదు చేసింది. ఇది ఆందోళనకరమైన సంకేతం. మే మధ్యభాగం నుండి నాలుగు దశలుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంవల్ల ఈ పెరుగుదల సంభవించింది. అంతటితో ఆగకుండా, వాణిజ్య ఎల్పీజీ ధర 19 కిలోల సిలిండర్‌కు సుమారు రూ.1,300 పెరిగింది. ఫిబ్రవరి నుంచి చూస్తే ఇది 75 శాతానికి పైగా పెరుగుదల. ఈ భారం హోటళ్ళు, రెస్టారెంట్లు, వసతి సేవలరంగంలో స్పష్టంగా ప్రతిఫలించింది. ఆ విభాగంలో ద్రవ్యోల్బణం 5.75 శాతానికి చేరింది. వ్యక్తిగత సంరక్షణ మరియు ఇతర వస్తుసేవల విభాగంలో ద్రవ్యోల్బణం 18.46 శాతమనే అసాధారణ స్థాయికి పెరిగింది. బంగారం, వెండివంటి విలువైన లోహాల ధరలు ఆకాశాన్నంటడం ఇందుకు ప్రధాన కారణం. గృహ ఎల్పీజీ ధర ఈనెల ప్రారంభంలో మళ్లీ రూ.29 పెంచారు. ఈ సర్దుబాటు జూన్ వినియోగదారు ఆహార ధరల సూచికలో పూర్తిగా కనిపిస్తుంది. హోల్‌సేల్ ధర సూచిక సంఖ్యలు మరియు దేశపు తొలి ఉత్పత్తిదారు ధర సూచిక సమీప భవిష్యత్తులో వెలువడనున్నాయి. ఉత్పత్తిదారులు, సగటు వ్యాపారులు ఈ ధరల భారాన్ని ఎంతమేరకు గ్రాహకుడిపైకి నెట్టారో, ఇంకా ఎంతమేరకు తాము మోస్తున్నారో అవి వెల్లడిస్తాయి. ఈ నేపథ్యంలో, ద్రవ్యోల్బణం ఇంకా భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) నిర్దేశించిన 4 శాతం లక్ష్యానికి తక్కువగానే ఉన్నప్పటికీ (2–6 శాతం సహన పరిధిలో), ఆర్బీఐ తన సాంప్రదాయ అనుకూల వైఖరిని విడువలేదు. ముందుముందు ధరల ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్న అప్రమత్తత అందుకు కారణం.

ద్రవ్యోల్బణం తీరుతెన్నులను కేవలం దేశీయ కోణం నుండి మాత్రమే చూస్తే పరిస్థితి అర్థం కాదు. అంతర్జాతీయ శక్తి రాజకీయాలను సమాంతరంగా అర్థం చేసుకోవాలి. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త సైనిక చర్యలతో ఇరాన్‌కు ఘర్షణ తీవ్రమైనప్పటి నుండి భారత రూపాయి ఆసియాలో అత్యంత తక్కువ పనితీరు చూపిన కరెన్సీగా నిలిచింది. మే నెలలో 97 రూపాయలకు చేరుకున్న డాలర్ మారకపు విలువ ఇప్పుడు 95–96 స్థాయికి దిగివచ్చింది. ఇందుకు ఆర్బీఐ విదేశీ మారక మార్కెట్లో డాలర్లను విక్రయించడం ద్వారా జోక్యం చేసుకోవడం తోడైంది. అయినప్పటికీ, హర్మూజ్ జలసంధి గుండా నిరంతరాయంగా సాగుతున్న చమురు రవాణా భారత్‌కు తాత్కాలిక ఊరటనిచ్చింది. ఇరాన్ ఈ జలమార్గంపై సుంకాలు లేదా ఆంక్షలు విధిస్తుందని జారీ అయిన హెచ్చరికలు ఇంకా పూర్తిగా చెదరిపోలేదు. అలా జరిగితే, భారత్‌వంటి శక్తి దిగుమతిదారు దేశాలు తీవ్రంగా ఇబ్బంది పడతాయి. ముడి చమురు ధరలు తగ్గినా తక్షణం ప్రభావం ఉండదు. చమురు మార్కెటింగ్ కంపెనీలు మే నెల ధర పెంపుల ద్వారా నష్టాలు తొలగించుకున్న తర్వాతే తిరిగి ధరలు తగ్గిస్తాయి. ఎల్పీజీ ధరలు కూడా స్థిరంగా మిగులుతాయని మార్కెట్ సంకేతాలు చెబుతున్నాయి. ఈ మొత్తం సందర్భంలో ఒక్క సానుకూలాంశమేమిటంటే.. ఆహారం మరియు ఇంధనాన్ని మినహాయించిన మూలాంశ ద్రవ్యోల్బణం (కోర్ ఇన్‌ఫ్లేషన్) 3.8–3.9 శాతం వద్ద పరిమితంగా ఉంది. గత కొన్ని నెలలతో పోలిస్తే ఇది దాదాపు మారలేదు. ఇది తయారీ రంగంలో ధరల ఒత్తిడి ఇంకా అదుపులో ఉందని సూచిస్తుంది. అంతర్జాతీయంగా అమెరికా–ఇరాన్ మధ్య దౌత్యకుశలత కొంత ముందడుగు వేయడం మరియు జలసంధి మూత పడకపోవడం చమురు ధరలకు కొంత స్థిరత్వాన్నిచ్చాయి. అయినప్పటికీ, భూరాజకీయ అనిశ్చితి తొలగిపోలేదు. ఈ పరిస్థితి వెంటనే మారవచ్చు, మరో అనుకోని పరిణామం చోటు చేసుకోవచ్చు. అంతర్గతంగా, బంగారం, వెండి ధరల పెరుగుదల, ఎల్పీజీ మరియు ఇంధన ధరల ప్రభావం ఆహారేతర సేవారంగంలో చొచ్చుకుపోవడం.. ఈ రెండు కారకాలు ద్రవ్యోల్బణ తీరును సంక్లిష్టం చేస్తున్నాయి. పట్టణ ప్రాంత గృహస్థులు రెస్టారెంట్ భోజన ఖర్చు, ప్రయాణ ఖర్చు, వ్యక్తిగత సంరక్షణ ఖర్చులు మూడూ ఒకేసారి పెరగడంతో సరాసరి ఖర్చు భారం మరింత పెరుగుతోంది.

ఆర్బీఐ తన సాంప్రదాయ అనుకూల వైఖరిని నిలబెట్టుకోవడం, వడ్డీ రేట్లను తగ్గించే దిశలో ఇప్పుడే అడుగు వేయకపోవడం.. ఈ నిర్ణయం ముందుచూపుతో తీసుకున్నదే. ద్రవ్యోల్బణం ఇప్పటికి 4 శాతం లక్ష్యాన్ని మించకపోయినా, ముందు నెలలలో పెరగవచ్చునన్న ఆందోళన కారణంగా ఉదారీకరణ ఆలోచన వాయిదా పడింది. చమురు ధరలు, ఎల్పీజీ ధరలు, రవాణా ఖర్చులు.. ఈ మూడూ ద్రవ్యోల్బణంపై గ్రేటర్ ట్రాన్స్‌మిషన్ ఎఫెక్ట్ చూపుతున్న తరుణంలో, కేంద్ర ప్రభుత్వం కూడా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన సందర్భమిది. పన్ను సర్దుబాటు ద్వారా ఇంధన ధరల ఒత్తిడిని అదుపు చేయగలిగే అవకాశం ఉన్నప్పటికీ, ఆర్థిక క్రమశిక్షణ కోసం విత్త లోటు పరిమితులు దానిని కష్టతరం చేస్తున్నాయి. కేంద్రానికి ఒక్క ఓదార్పు ఏమిటంటే.. మూలాంశ ద్రవ్యోల్బణం నిలకడగా ఉండడం. ఇది తయారీ మరియు సేవారంగాలలో వేతన–ధర చక్రం ఇంకా ప్రారంభం కాలేదని చెప్పే సంకేతం. అయినప్పటికీ, శాంతి చర్చలు ఫలించినా, హర్మూజ్‌పై ఉద్రిక్తత తగ్గినా, ద్రవ్యోల్బణం వేగంగా తగ్గే అవకాశం నేరుగా లేదు. చమురు మార్కెటింగ్ సంస్థలు ధరలు తగ్గించడానికి తొందరపడవు. ఎల్పీజీ ధరలు అంత సులభంగా వెనక్కి రావు. ఇరాన్ జలసంధి ద్వారా రవాణాపై ఆంక్షలు లేదా సుంకాలు విధించే అవకాశం పూర్తిగా తోసిపుచ్చలేము. కాబట్టి, ఈ పరిస్థితిలో ప్రభుత్వం, ఆర్బీఐ రెండూ 'వేచి చూడు' వైఖరిలోనే ఉండాల్సి వస్తోంది. సంపూర్ణ శాంతి వెలిసినా ధరలపై వెంటనే అనుకూల ప్రభావం కనిపించకపోవచ్చు. ఇదిప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ ముందున్న కఠిన వాస్తవం. గ్రాహకుడికి ఉపశమనం అందించాలంటే, అంతర్జాతీయ పరిస్థితిపై ఆధారపడటం కాదు, దేశీయ సరఫరా వ్యవస్థ బలోపేతం, ఇంధన రంగ సంస్కరణలు, ప్రత్యేకంగా వంట గ్యాస్ ధరల నిర్వహణలో దీర్ఘకాలిక విధాన స్పష్టత అవసరం!



## అదే.. బలహీనత

ఒక చిన్న ప్రశ్న అడగనా?

మీరు ఎప్పుడైనా ఒక అవకాశం ముందు నిలబడి –"నాకు చేతకాదు" అని వెనక్కి తిరిగారా? పరీక్షకు కూర్చోకముందే ఫెయిలైపోయినట్లు భావించారా? వ్యాపారం పెట్టాలనుకుని, మొదలుపెట్టకముందే మానేశారా? అయితే ఆలిస్ వాకర్ మీ గురించే మాట్లాడారు. "ప్రజలు తమ శక్తిని కోల్పోవడానికి అత్యంత సాధారణ మార్గం.. తమకు అసలు శక్తి లేదని భావించడమే." ఈ ఒక్క వాక్యంలో ఎంత నిజం దాగుందో ఆలోచిస్తే ఒళ్ళు జలదరిస్తుంది.

ఆలిస్ వాకర్ అమెరికాలో వర్ణవివక్ష రాజ్యమేలుతున్న కాలంలో నల్లజాతి స్త్రీగా జీవించారు. ప్రతి అడుగూ పోరాటమే అయినా ఆగలేదు. 1982లో రాసిన 'ది కలర్ పర్పుల్' నవలకు పులిట్జర్ బహుమతి వచ్చింది. పౌర హక్కులు, మహిళా సాధికారత కోసం జీవితాంతం నిలిచారు. అలాంటి మనిషి చెప్పిన మాటలు –పుస్తకపు జ్ఞానం కాదు. మంటల మధ్య పరీక్షించుకున్న సత్యాలు.

**శక్తి పోవడం బయటినుంచి కాదు..**
**లోపలి నుంచే మొదలవుతుంది**

మనం తరచుగా అనుకుంటాం –"పరిస్థితులు నన్ను ఆపాయి." "అవకాశం ఇవ్వలేదు." "సంపద లేదు, పలుకుబడి లేదు." ఇవన్నీ నిజమే కావచ్చు. కానీ వాకర్ చెప్పింది వేరే విషయం. పదేపదే ఎదురయ్యే వైఫల్యాలు, "నువ్వు చేయలేవు" అని చుట్టూ ఉన్నవాళ్ళు అనే మాటలు, అందరూ విజయం సాధిస్తుంటే తాను మాత్రం వెనకపడుతున్నానే అనే భావన.. ఇవన్నీ కలిసి మన మనసులో ఒక తప్పుడు నమ్మకాన్ని నాటుతాయి. అదే –"నాకు చేతకాదు."

ఈ పదాలే.. మనిషిని లోపలనుంచి ఖాళీ చేసే అతి పెద్ద దోపిడీ. బాహ్యశక్తులు మన అవకాశాలను లాక్కోవడానికి ముందే, మనం స్వయంగా మన శక్తిని వదులుకుంటున్నాం. శత్రువు బయట లేడు.. మనలో మనసులో ఉన్నాడు.

నమ్మకం మారితే ప్రపంచం మారుతుంది

మన నమ్మకాలు ప్రవర్తనను శాసిస్తాయి. ప్రవర్తన మన ఫలితాలను నిర్ణయిస్తుంది. సామర్థ్యంపై అనుమానం ఉన్నవాళ్ళు అవకాశాలవైపు అడుగేసే సాహసం చేయరు. నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడతారు. అడ్డంకులను ప్రశ్నించకుండా అంగీకరిస్తారు. దీనికి భిన్నంగా –"నాకు చేతవుతుంది" అని నమ్మేవాళ్ళు కష్టాల్లోనూ ప్రయత్నం ఆపరు. పడినా లేస్తారు. తప్పు నుంచి నేర్చుకుంటారు. ఆత్మవిశ్వాసం విజయానికి గ్యారెంటీ కాకపోవచ్చు. కానీ ప్రయత్నం మాత్రం ఆపదు. అదే తేడా.


చరిత్ర చెప్పే నిజం

గాంధీ దగ్గర సైన్యం లేదు. అధికారం లేదు. కానీ "సత్యమే శక్తి" అనే నమ్మకముంది. అది బ్రిటీష్ సామ్రాజ్యాన్ని వణికించింది. నెల్సన్ మండేలా 27 సంవత్సరాలు జైలులో ఉన్నారు. అయినా మనసులో నుంచి శక్తి పోలేదు. ఎందుకంటే దాన్ని వదులుకోవడానికి ఆయన ఒప్పుకోలేదు. చరిత్రలో సమాజాలను మార్చిన వాళ్ళంతా అధికారిక పదవులతో కాదు, ఆత్మవిశ్వాసంతో మొదలుపెట్టారు. అదే వారి మొదటి ఆయుధం.

నేటి తరానికి ఇది ఎందుకు అవసరం?

సోషల్ మీడియాలో అందరూ విజయవంతంగా కనిపిస్తారు. నిరంతర పోలికల మధ్య "నేనేమీ కాను" అనే భావన సులువుగా చొరబడిపోతుంది. అల్గారిథమ్‌లు, కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వాలు "అంతా వారి చేతుల్లోనే ఉంది, నేనేం చేయగలను?" అనే నిస్సహాయత పెరుగుతోంది. సరిగ్గా ఈ సమయంలోనే వాకర్ మాటలు కళ్ళు తెరిపిస్తాయి. బాహ్య పరిస్థితులు ప్రభావం చూపుతాయి, నిజమే. కానీ వ్యక్తిగత నిర్ణయాలకు శక్తి ఉంది. మార్పు ఎప్పుడూ "నాకు చేతవుతుంది" అనే నమ్మకం నుంచే మొదలవుతుంది. మన ముందున్న అడ్డంకులు నిజమైనవే. కానీ వాటన్నిటికంటే పెద్ద అడ్డంకి –"నేనేమీ చేయలేను" అనే ఆలోచన. ఆ ఆలోచన లేకపోతే పేదరికంలోంచి లేచినవాళ్ళు ఉన్నారు. వివక్షను ఎదిరించినవాళ్ళు ఉన్నారు. వారి రహస్యం ఒక్కటే.. తమ శక్తి తమలోనే ఉందని ముందే గుర్తించడం. సాధికారత లోపలి నుంచే మొదలవ్వాలి. ఆ తలుపు తాళం చెవి ఎవరి దగ్గరో లేదు –మీ దగ్గరే ఉంది!

# ఇదీ.. హిమవన్నగ విజయం!





హిమాలయాల గుండెల్లో 13.14 కిలోమీటర్ల పొడవున చెక్కిన జోజిలా సొరంగం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ప్రాంతంలో నిర్మించిన అతిపొడవైన సొరంగంగా చరిత్రకెక్కింది. దశాబ్దాలుగా శీతాకాలంలో కశ్మీర్ లోయకు దూరమైన లడాఖ్ ప్రజలకు ఇది బారమాస జీవనాడిగా మారనుంది. 6,800 కోట్ల రూపాయల వ్యయంతో, వేలాది కార్మికుల త్యాగంతో సాధించిన ఈ విజయం భారతదేశ ఇంజనీరింగ్ శక్తికి, వ్యూహాత్మక దృఢత్వానికి చిరస్మరణీయ నిదర్శనం!

జూన్ 9, 2026నాటి తెల్లవారుజామున హిమాలయాల గుండెల్లో అద్భుత ఘట్టం చోటుచేసుకుంది. సముద్రమట్టానికి 11,578 అడుగుల ఎత్తున, మైనస్ 30 డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయే జోజిలా గడ్డిలో 13.14 కిలోమీటర్ల పొడవైన సొరంగం తన చివరి పేలుడును సాక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచంలోనే ఎత్తైన ప్రాంతంలో నిర్మించిన అతిపొడవైన సొరంగంగా చరిత్రలో స్థానం సంపాదించిన జోజిలా టన్నెల్ కశ్మీర్ లోయను లడాఖ్‌తో అనుసంధానించడంలో శతాబ్దపు కలను నిజం చేయనుంది. కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ ఈ సందర్భాన్ని "భారతదేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో చారిత్రాత్మక దినం" అని అభివర్ణించారు. నిజంగానే ఇది కేవలం ఒక సొరంగం పూర్తికావడం మాత్రమే కాదు.. ఒక దేశం తన సరిహద్దులకు వెన్నుదన్నుగా నిలిచే సంకల్పానికి చెక్కిన మహత్తర శిల్పం. రూ.6,800 కోట్లతో సెంట్రల్ కశ్మీర్ గండర్బాల్ జిల్లాలోని బాల్తాల్ నుండి లడాఖ్‌లోని మీనామార్గ్ వరకు విస్తరించిన సొరంగం.. హిమాలయాలను అడ్డుకున్న సంకెలను తెంచుతున్నట్టే. భారతదేశపు ఇంజనీరింగ్ శక్తి, శ్రామికుల పట్టుదల, జాతీయ సమగ్రతపై అచంచలమైన నిబద్ధత.. ఈ మూడింటి సమ్మేళనమే జోజిలా సొరంగం! గడ్డకట్టిన శిలలను తొలచి, హిమపాతాలను తట్టుకొని, మైనస్ ఉష్ణోగ్రతల్లో రేయింబవళ్లు శ్రమించిన వేలాది కార్మికుల ఆత్మవిశ్వాసమే సొరంగానికి పునాది. ఏ పాఠ్యపుస్తకమైనా ఈ సాహసాన్ని స్వర్ణాక్షరాలతో లిఖించాల్సిందే!

జోజిలా సొరంగ నిర్మాణం సాంకేతిక పరిజ్ఞానం దృష్ట్యా భారత ఇంజనీరింగ్ చరిత్రలోని అత్యంత సంక్లిష్టమైన ప్రాజెక్టులలో ఒకటి. పశ్చిమ హిమాలయ శ్రేణి యొక్క భూగర్భ శిలా నిర్మాణం అత్యంత అస్థిరంగా ఉంటుంది. 13 కిలోమీటర్ల పొడవులో శిలా వర్గీకరణ ఏకంగా 67సార్లు మారిందని ఇంజనీర్లు నిర్ధారించారు. మంచు హిమపాతాలు, శిలాపాతాలు, హిమవర్షాలు.. ఇవి కేవలం సవాళ్ళు మాత్రమే కాదు, నిరంతరం ప్రాణాంతక ముప్పులు. ఐదు భారీ హిమపాతాలలో ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు, 172మంది చిక్కుకుపోయి రక్షించబడ్డారు. కశ్మీర్ వైపు మైనస్ 20, డ్రాస్‌వైపు మైనస్ 30 డిగ్రీల సెల్సియస్ చలిమంచులో ఏడాదిలో 100 రోజులపైగా తీవ్ర వాతావరణ పరిస్థితులు నెలకొంటాయి. ఈ పరిస్థితుల్లో యంత్రాలు పని చేయడం సాధ్యం కాదు. మానవ సంకల్పం మాత్రమే ఆ శూన్యాన్ని పూరిస్తుంది. సొరంగం లోపల నీటి చొరబాటు, వాయు నిర్వహణ సమస్యలు, మరియు భూగర్భ ఒత్తిడులు.. ప్రతి అడుగూ ఒక పరీక్ష. సొరంగం బయటకు వచ్చే 31 కిలోమీటర్ల మార్గాన్ని కూడా సురక్షితం చేయడానికి మూడు వంతెనలు, రెండు అదనపు సొరంగాలు నిర్మించారు. మంచు తుఫానుల నుంచి రక్షణకు 6 కిలోమీటర్ల పొడవున క్యాచ్ డ్యామ్‌లు, రక్షణ గోడలు, డిఫ్లెక్టర్ డ్యామ్‌లు నిర్మించారు. సొరంగంలో స్వయంచాలక విద్యుద్దీపాలు, అత్యవసర ఫోన్ వ్యవస్థలు, సందేశ సంకేత వ్యవస్థలు, రేడియో సౌలభ్యాలు... ప్రయాణికుల భద్రత నిమిత్తం ఏర్పాటయ్యాయి. ఇంత అపారమైన ఇంజనీరింగ్ జ్ఞానాన్ని, శ్రమను, సమయాన్ని వెచ్చించి సాధించిన నిర్మాణం.. కేవలం రోడ్డు మార్గం కాదు, భారతదేశపు సాంకేతిక పరిపక్వతకు ప్రతీక. సొరంగం ద్వారా వాహనాలు గంటకు 80 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించవచ్చు. జోజిలా పాస్‌పై నిత్యం 30–40 కిలోమీటర్లకే పరిమితమైన పరిస్థితితో పోలిస్తే ఇది విప్లవాత్మక మార్పు. ప్రపంచ ఇంజనీరింగ్ సమాజం ఈ నిర్మాణాన్ని "హిమాలయ ఇంజనీరింగ్ అద్భుతం" అని పిలవడం న్యాయసమ్మతం.

జోజిలా సొరంగం ముగింపు కేవలం నిర్మాణ విజయం మాత్రమే కాదు; ఇది వ్యూహాత్మక, మానవీయ, ఆర్థిక పునరుజ్జీవనానికి సూచిక. భారతదేశం 1947 తర్వాత చైనా మరియు పాకిస్తాన్‌లతో పలుమార్లు సైనిక ఘర్షణలను ఎదుర్కొంది. ముఖ్యంగా 1962 మరియు 1999లలో. ప్రతిసారీ, అనుసంధాన లేమి మరియు సైనిక సంభారాల రవాణాలో జాప్యం సమస్యలు తీవ్రంగా వేధించాయి. నియంత్రణ రేఖ మరియు వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి నిరంతర సామర్థ్యం నిలబెట్టుకోవడానికి నిరాటంక రవాణా అవసరమైంది. జోజిలా సొరంగం ఇప్పుడు లడాఖ్‌లో మోహరించిన భారత సేనలకు బారమాస రవాణా సదుపాయాన్ని అందిస్తుంది. లాజిస్టిక్స్ విశ్వసనీయత మరియు వ్యూహాత్మక ప్రాప్యత గణనీయంగా మెరుగుపడతాయి. అందుకే మంత్రి గడ్కరీ ఈ సొరంగాన్ని "భద్రతా దృక్కోణం మరియు జాతీయ సమగ్రత దృక్కోణంలో గేమ్ చేంజర్" అని అభివర్ణించారు.

స్థానిక జీవితాలమీద ఈ సొరంగం ప్రభావం అంతకంటే లోతైనది. కార్గిల్–డ్రాస్ ప్రాంత ప్రజలు ప్రతి శీతాకాలంలో 4నుండి 6 నెలలు కశ్మీర్ లోయనుండి వేరుపడి జీవించేవారు. హిమపాతాలు, కొండచరియలు కారణంగా జోజిలా పాస్ మూసివేయబడేది. ఆ రోజుల్లో వైద్య అత్యవసర పరిస్థితులు తీర్చడం కష్టమైపోయేది. విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేకపోయేవారు. నిత్యావసర సరుకులు అడుగంటి ప్రజలు పొడిగూరలు, ధాన్యాలపై ఆధారపడేవారు. జోజిలామీద మరణాలు కూడా సంభవించేవి. ప్రతి చలికాలం ఒక జీవితపరీక్ష. ఇప్పుడు ఈ సొరంగం ఆ శాపాన్ని చెరిపివేస్తుంది. వస్తు సరఫరా నిరాటంకంగా సాగుతుంది. ప్రయాణికులు సురక్షితంగా చేరుకుంటారు. అమర్నాథ్ యాత్ర భక్తులకు బేస్ క్యాంప్ బాల్తాల్‌లో ఉన్నందున వాళ్లకు ఇదొక ఆశీర్వాదం. అడ్వెంచర్ టూరిజం, స్కీయింగ్ వంటి కార్యకలాపాలు డ్రాస్‌లో వర్ధిల్లడానికి వేదిక సిద్ధమైంది. ఆర్థిక ప్రగతికి మరో ద్వారం తెరుచుకుంటోంది. 2026 నాటికి సొరంగం పూర్తి పనితీరు సాధించేందుకు సుమారు రెండేళ్లు పట్టవచ్చు. నీటి చొరబాటు నివారణ, ఎలక్ట్రానిక్ వ్యవస్థల ఏర్పాటు వంటి పనులు కొనసాగుతున్నాయి. అయినా అత్యవసర పరిస్థితుల్లో, ముఖ్యంగా సైనిక అవసరాలకు సొరంగం వినియోగించవచ్చని అధికారులు తెలిపారు. జోజిలా సొరంగం భారతదేశం తన కష్టమైన సరిహద్దులను చేరుకొని, హిమాలయాల ఒడిలో జీవించే మానవులను మిగతా దేశంతో అనుసంధానించే సంకల్పానికి సజీవ సాక్ష్యం. ఇది ఒక సొరంగం మాత్రమే కాదు –ఇది లక్షల స్వప్నాల మార్గం! ■



సంపాదించే డబ్బు మీలో అప్పటికే ఉన్న లక్షణాలను మరింతగా పెంచి పోషిస్తుంది. రూ.10 వేలు ఉన్నప్పుడు బాధ్యతారహితంగా ఉన్నట్లయితే, రూ.10 లక్షలు వచ్చినప్పుడూ అదే తీరు కొనసాగే అవకాశాలే ఎక్కువ. చరిత్రలో అనేక మంది లాటరీ విజేతలు కోట్లు గెలిచినా కొద్ది సంవత్సరాల్లోనే దివాళా తీశారు. ఎందుకంటే డబ్బు వారిని మార్చలేదు. వారిలో ఉన్న అలవాట్లనే విస్తరించింది. డబ్బుకంటే వ్యక్తిత్వమే వేగంగా విస్తరిస్తుంది. కాబట్టి సంపదకు ముందే స్వభావాన్ని సంస్కరించుకోండి. సింపుల్‌గా చెప్పాలంటే అలవాట్లు అదుపులో ఉంటే.. ఆస్తులు నియంత్రణలో ఉంటాయి.

–మహాదేవ

**వింతల్లో వింతలు**

## హనీవీరుడు!




జర్మనీకి చెందిన యువకుడు ఆంద్రే ఆర్టోల్ఫ్ అసాధారణమైన సాహసాలకు పేరుగాంచిన వ్యక్తి. ఇటీవల అగ్స్‌బర్గ్ నగరంలో జరిగిన ఒక ప్రత్యేక పోటీలో ఆయన కేవలం అరవై సెకండ్లలో 1,273 గ్రాముల (దాదాపు కిలో నాలుగు వందల గ్రాముల) తేనెను మింగేసి ప్రపంచ రికార్డు నెలకొల్పాడు! తేనె –నీళ్ళలా గుటకేయడం సాధ్యం కాదు. మెక్కడానికీ తేలిగ్గా ఉండదు. అంత గట్టి, జిగురైన ద్రవాన్ని అంత వేగంగా మింగడం మాటలు కాదు. వీడియో చూసిన నెటిజన్లు నోరు వెళ్ళబెట్టారు. ఒక్కో గరిటెడు తేనె తింటున్న వేగం చూస్తే ఎవరికైనా గొంతు నొప్పెట్టినట్టు అనిపిస్తుంది! ఈ "తేనె వీరుడి" సాహసానికి ప్రపంచమంతా అవాక్కైంది.



## సూపర్ సుబ్బు వచ్చేస్తున్నాడు

సందీప్ కిషన్, మిథిలా పాల్కర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్' ఒరిజినల్ వెబ్‌సిరీస్ 'సూపర్ సుబ్బు'. ఈ కామెడీ ఎంటర్‌టైనర్ స్ట్రీమింగ్ డేట్ వచ్చేసింది. జులై 2నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా సిరీస్ ప్రసారం కానుంది. తెలుగుతోపాటు హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో కూడా ఈ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతుంది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ నెట్‌ఫ్లిక్స్ ఇండియా వీడియో రిలీజ్ చేసింది. ఈ సందర్భంగా "ఓ అమాయక యువకుడు.. అత్యంత సంప్రదాయ గ్రామం.. అసాధ్యమైన ఓ ఉద్యోగం" అని ఆ వీడియోకి క్యాప్షన్ కూడా ఇచ్చింది. ఇప్పటికే, విడుదల చేసిన ఈ సిరీస్ ఫస్ట్‌లుక్, టీజర్ బాగున్నాయి. కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించేలా కామెడీ బ్యాక్‌డ్రాప్‌తో దర్శకుడు మల్లిక్ రామ్ ఈ సిరీస్‌ను తీశారు. ఈ సిరీస్‌లో సందీప్ కిషన్‌కు తండ్రిగా మురళీశర్మ నటించారు. బ్రహ్మానందం, సంపూర్ణేశ్‌బాబు కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు.

## హాట్ స్టార్!


దివ్యభారతి

## ఆ విషయంలో నేను లక్కీ

ఈ ఏడాది ప్రారంభంలోనే 'రాజాసాబ్'తో తెరపై సందడి చేసింది కథానాయిక మాళవిక మోహనన్. కొత్తదనం నిండిన కథల్ని ఎంచుకోవడం వైపు మొగ్గు చూపుతున్న ఈ భామ.. ప్రస్తుతం 'సర్దార్-2', 'పాకెట్ నోవెల్' లాంటి చిత్రాలతో తీరిక లేకుండా గడుపుతోంది. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న మాళవిక.. తను కలిసి పనిచేసిన దర్శకుల గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. "నేను కథల ఎంపికలో చాలా జాగ్రత్తగా ఉంటాను. ఒక నటుడి ప్రతిభ అనేది వారు పనిచేసే దర్శకులపైనే ఆధారపడి ఉంటుందని నేను బలంగా నమ్ముతాను. ఎందుకంటే దర్శకులే సినిమాకి సారథులు. వారు ఒక కథను ఊహించుకొని.. సినిమాగా మలుస్తారు. ఒకవేళ ఆ చిత్రం అంత గొప్పగా లేకపోతే.. పాత్ర విషయంలోగానీ, ప్రేక్షకులపై ఆ పాత్ర చూపే ప్రభావం విషయంలోగానీ.. ఎంత కష్టపడినా మిమ్మల్ని మీరు గొప్పగా చూపించుకోవడం సాధ్యం కాదు. సినిమాను రూపొందించే వ్యక్తి సమర్థులు కాకపోతే.. ఆ చిత్రాన్ని ఏవిధంగానూ మనం కాపాడలేం. ఆ విషయంలో నేను అదృష్టవంతురాలిని. నేను కార్తీక్ సుబ్బరాజ్, లోకేశ్ కనగరాజ్, పా. రంజిత్, పి.ఎస్ మిత్రన్‌లాంటి అద్భుతమైన దర్శకులతో పనిచేశాను. వారందరి నుంచి ఏదోక కొత్త విషయాన్ని నేర్చుకున్నా" అని చెప్పుకొచ్చింది మాళవిక.





## కాక్టెయిల్-2కి 'ఏ'

బాలీవుడ్‌లో క్రేజీ ప్రాజెక్ట్ రూపొందిన 'కాక్టెయిల్-2' చిత్రానికి సెన్సార్ బోర్డు 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. హోమీ అదజానియా దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం.. జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. దీనికి జూన్ 14 అర్ధరాత్రి నుంచే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. యూత్ఫుల్ కంటెంట్, కొత్త జోడీల కాంబినేషన్ వల్ల 'కాక్టెయిల్-2'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మడాక్ ఫిల్మ్స్ రూపొందిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్, తారలు కృతిసనన్, రష్మిక మందన్న ప్రధాన పాత్రలు పోషించారు. 12 ఏళ్ల కెరీర్‌లో కృతి సనన్‌కు ఇదే తొలి 'ఏ' రేటెడ్ చిత్రం. రష్మిక మందన్నకు హిందీలో 'యానిమల్' తర్వాత ఇది రెండో 'ఏ' సర్టిఫికెట్ మూవీ. ఇక షాహిద్ కపూరు 'కమినే', 'ఉడ్తా పంజాబ్', 'కబీర్ సింగ్', 'ఓ రోమియో' తర్వాత ఐదో 'ఏ' రేటెడ్ చిత్రమిది. 'ఓ రోమియో' ఆయన చివరి చిత్రం కావడంతో వరుసగా రెండు 'ఏ' రేటెడ్ సినిమాలు రావడం షాహిద్ కెరీర్‌లో ఇదే తొలిసారి. 2012లో విడుదలైన 'కాక్టెయిల్' తొలి భాగానికి యూఏ సర్టిఫికెట్ లభించగా, నిడివి 146 నిమిషాలు మాత్రమే. అంటే సీక్వెల్ 4 నిమిషాలు ఎక్కువ. ఈ నేపథ్యంలో 'ఏ' సర్టిఫికెట్‌తో వస్తున్న 'కాక్టెయిల్-2' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితం రాబడుతుందో చూడాలి.

## ఐయాం గేమ్ రిలీజ్ డేట్ ఫిక్స్




మలయాళ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో దుల్కర్ సల్మాన్‌కి ఒక్క మలయాళ ఇండస్ట్రీలోనే కాకుండా మన దగ్గర కూడా మంచి ఆదరణ ఉన్న సంగతి తెలిసిందే. అలా దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన అన్ని సినిమాలు దాదాపు తెలుగు రిలీజ్ కూడా అవుతూ ఉంటాయి. అయితే దుల్కర్ నటిస్తున్న అవైటెడ్ సాలిడ్ యాక్షన్ మాస్ ప్రాజెక్ట్ ఐ యాం గేమ్ సినిమాకి సంబంధించిన రిలీజ్ డేట్ ఇపుడు వినిపిస్తుంది. దర్శకుడు నహాష్ హిదాయత్ తెరకెక్కిస్తున్న సినిమా ఈ ఆగస్టు 20న థియేటర్స్‌లో పలు భాషల్లో విడుదల కానున్నట్లు సినీ వర్గాలు కన్ఫర్మ్ చేసాయి. సో దుల్కర్ నుంచి కాంతలాంటి ఫ్లాప్ తర్వాత ఈ సినిమాతో తను బౌన్స్ బ్యాక్ అవుతాడా? లేదా? అనేది అప్పటి వరకు వేచి చూడాలి. ఇక ఈ సినిమాకి నిర్మాణం కూడా దుల్కర్ అందిస్తుండగా తనతో సాలిడ్ ట్రాక్ రికార్డ్ ఉన్న జేక్స్ బిజాయ్ సంగీతం అందిస్తున్నాడు.

## వారణాసి క్లైమాక్స్‌పై కసరత్తులు

దర్శకధీరుడు రాజమౌళి - మహేష్‌బాబు కలయికలో రాబోతున్న సినిమా 'వారణాసి'. తాజాగా చిత్ర యూనిట్ క్లైమాక్స్ షూట్‌కి సన్నాహాలు చేసుకుంటోంది. నాలుగు కోట్ల రూపాయల భారీ సెట్‌లో సినిమా క్లైమాక్స్ యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తారట.
మహేష్ అభిమానులకు యాక్షన్ సీక్వెన్స్ కనులవిందుగా ఉంటుందని టాక్. ప్రియాంక ఈ సినిమాలో మందాకినిగా కనిపిస్తూ ఉండగా.. మహేశ్ రుద్రగా.. శ్రీరాముడిగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. 'వారణాసి' చిత్రం రూ.1300 కోట్లకు పైగా భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతోంది. కాగా ఈ భారీ ప్రాజెక్ట్‌ను కెఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్నారు.
ఇప్పటికే విడుదలైన టీజర్‌కు దేశవ్యాప్తంగా మంచి స్పందన లభించింది. చిత్రానికి సంగీతాన్ని ఎంఎం కీరవాణి అందిస్తుండగా, కథా కథనాన్ని విజయేంద్ర ప్రసాద్ రూపొందించారు. ఇక ఈ సినిమాకి దేవా కట్టా సంభాషణలు అందిస్తున్నారు. ఈ సినిమాను పూర్తిగా ఐమాక్స్ ఫార్మాట్లో చిత్రీకరిస్తుండగా, పలు భాషల్లో విడుదల చేయనున్నారు.

## డ్రాగన్‌లో బాలీవుడ్ బ్యూటీ?



ప్రశాంత్ నీల్ -ఎన్టీఆర్ కలయికలో రానున్న సినిమా డ్రాగన్. ఇప్పుడు ఈ సినిమాలో మరో బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ కూడా కీలక పాత్రలో కనిపించబోతోందట. ఆమధ్య వదిలిన గ్లింప్స్ వీడియోలో సినిమాలోని అనేక పాత్రలను ఇంట్రొడ్యూస్ చేసిన ప్రశాంత్ నీల్, కథలోని మెయిన్ కాన్‌ఫ్లిక్ట్‌ను రివీల్ చేయకుండా ఉంచాడట. ఆ మెయిన్ కాన్‌ఫ్లిక్ట్‌కి సంబంధించిన ట్రాక్‌లో కృతిసనన్ కూడా కనిపించబోతుందని తెలుస్తోంది. ప్రశాంత్ నీల్ సినిమా అనగానే ఫుల్ బ్లాక్ అండ్ గ్రే షేడ్ ఫ్రేమ్ మాత్రమే ఎక్కువ కనిపిస్తోంది. కానీ, ఎన్టీఆర్‌తో తీస్తున్న సినిమా ఫ్లాష్‌బ్యాక్ మొత్తం కలర్‌ఫుల్‌గా ఉంటుందట. పైగా ఈ ఫ్లాష్‌బ్యాక్‌లో బ్లాక్ షేడ్ ఫ్రేమ్ కూడా కనిపించదట. మరి ప్రశాంత్ నీల్ ఫ్లాష్‌బ్యాక్ కోసం అంత కలర్ ఫుల్‌గా ఏం తీస్తున్నాడో చూడాలి. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి ఈ సినిమాని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. మొత్తానికి ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది 2027 జూన్ 11న థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు.





## 'సంక్రాంతి సరుకు' ఏం చూపిస్తాడో!

టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి మరో భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ఆయన, ఫ్యామిలీ ఆడియన్స్‌ను అలరించే కథలతో దాదాపు 100 శాతం విజయాల రికార్డును కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా సంక్రాంతి సీజన్‌లో ఆయన సినిమాలకు ప్రత్యేక క్రేజ్ ఏర్పడింది. 'సంక్రాంతికి వస్తున్నాం', 'మన శంకర వరప్రసాద్ గారు' వంటి వరుస విజయాల తర్వాత అనిల్ రావిపూడి ఇప్పుడు విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్‌లతో కలిసి ఓ క్రేజీ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే వెంకటేష్‌తో 'ఎఫ్2', 'ఎఫ్3'వంటి విజయవంతమైన చిత్రాలు అందించిన అనిల్, కళ్యాణ్ రామ్‌తో తన తొలి చిత్రం 'పటాస్' ద్వారా సూపర్ హిట్ అందు కున్నారు. ఇప్పుడు ఈ ఇద్దరు హీరోలను ఒకే సినిమాలో చూపించబోతుండటంతో ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్న చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఇప్పటికే పూర్తయ్యాయి. ప్రీ-ప్రొడక్షన్ పనులు కూడా దాదాపు ముగింపు దశకు చేరుకున్నాయని సమాచారం. పూర్తిస్థాయి యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా టైటిల్‌కు సంబంధించి ఆసక్తికరమైన ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. పండుగ వాతావరణం, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్, అనిల్ రావిపూడి స్టైల్ కామెడీకి సరిపోయేలా ఈ చిత్రానికి 'సంక్రాంతి సరుకు' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్టు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఈ టైటిల్ మాస్, ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.